# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 196 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 19 జూన్ 2026 | పేజీలు : 2




## విద్యతోనే భవిష్యత్తు

- జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2

ప్రతీ ఒక్కరు బాధ్యతగా

## మొక్కలు నాటాలి

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం




2 లో



# దూసుకొచ్చిన మృత్యువు

- నెల్లుట్ల వద్ద  రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి
- ఆగిఉన్న మినీట్రక్కును ఢీకొట్టిన లారీ



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ముగ్గురి ప్రాణాలను బలితీసుకుంది. హైద్రాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై లింగాలఘణపురం మండలం నెల్లుట్ల వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో దేవరుప్పల మండల కేంద్రానికి చెందిన వ్యాపారి ఝూర్ రోహిత్ (22), యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లికి చెందిన మినీ ట్రక్కు డ్రైవర్ ననుబాల మహేశ్ (22), మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెంకు చెందిన లారీ డ్రైవర్ దొనికెని రాజేందర్ (27) అనే ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలపాలై మృతిచెందారు. లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి దేవరుప్పలకు కిరాణాసామానుతో వస్తున్న మినీట్రక్కు అర్ధరాత్రి తర్వాత నెల్లుట్ల ఫ్లైఓవర్ సమీపానికి రాగానే టైర్ పగిలిపోయింది. వెంటనే గమనించిన ట్రక్కు డ్రైవర్ మహేశ్, వ్యాపారి రోహిత్ వాహనం ఆపి కిందకు దిగి పరిశీలించి పగిలిన టైర్ మార్చుకునేందుకు ప్రయత్నించారు. అయితే వీరివద్ద జాకీ లేకపోవడంతో వెనకాల వస్తున్న లారీని ఆపి డ్రైవర్ రాజేందర్‌ను జాకీ అడిగి తీసుకుని టైర్ మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి అతివేగంగా వస్తున్న మరోలారీ ఆగి ఉన్న మినీ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టైర్ మార్చుతున్న మహేశ్, రోహిత్‌తో పాటుగా జాకీ ఇచ్చి పక్కనే నిలబడ్డ లారీ డ్రైవర్ రాజేందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెం టనే 108 సిబ్బంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలోనే ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు.

**వారంలోనే ఆరుగురు బలి..**

లింగాలఘణపురం మండలం పరిధిలో జరిగిన రెం డు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఈ నెల 12న అర్ధరాత్రి తర్వాత జనగామ - సూర్యాపేట జాతీయ రహదారిపై నవాబుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం జరిింది. కారు, -లారీ ఢీకొన్న ప్రమాదంలో కాజీపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు.  తాజాగా నెల్లుట్ల వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో మరో ముగ్గురు మృ త్యువాత పడ్డారు. సరిగ్గా వారం కూడా తిరగకముందే ఆరుగురు మృత్యువడిలోకి చేరడంపై బాధకరం.


wanted

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# విద్యతో పేదరికాన్ని జయించవచ్చు

- **తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి**
- **కష్ట పడితేనే కేరీర్ బాగుంటది**
- **గణితంపై ప్రత్యేక దృష్టి సారించాలి**
- **విద్యార్థులకు గణితం బోధించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులు గణితంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గణితం అత్యంత ప్రాధాన్యత సబ్జెక్ట్ అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు. గురువారం జనగామ మండల పరిధిలోని గల చౌడారం కేజీబీవీ పాఠశాలలో ఆన్ అకాడమీ తరగతులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటించి, వారి అభ్యాసన స్థాయిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో తరగతి గదిలో విద్యార్థులకు స్వయంగా గణితం బోధిస్తూ, గణితంపై భయం కాకుండా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు అన్ అకాడమీ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు మూడు సంవత్సరాల ప్రణాళికతో అందుబాటులో ఉన్నాయని, వీటిని విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. గణితం, సైన్స్, సాంఘీక సబ్జెక్టులను అధిక ప్రాధాన్యతతో అభ్యసించాలని, ముఖ్యంగా గణితానికి మరింత సమయం కేటాయిస్తేనే ఉన్నత విద్యా అవకాశాలు, మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, పోషకాహారం తీసుకోవడం, సమయానికి నిద్రపోవడం ద్వారా చదువులో మరింత ఏకాగ్రత సాధించవచ్చని సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయుల ద్వారా (లేదా) అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అందరినీ సమానంగా చదివిస్తూ, ఎలా చదవాలో సరైన పద్ధతిలో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముఖ్యంగా గణిత బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేజీబీవీ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, పాఠశాల పరిసరాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. పాఠశాల చుట్టుపక్కల ఎక్కడా పిచ్చిమొక్కలు కనిపించకుండా వెంటనే తొలగించాలని, వారం రోజుల్లో మళ్లీ తనిఖీ చేస్తానని హెచ్చరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. కేజీబీవీలో బాస్కెట్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పీఈటీకి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యం, పరిశుభ్రత, క్రీడలు, సాంకేతిక ఆధారిత అభ్యాస అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ అకాడమీ తరగతులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి పాఠశాల, జిల్లా గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరిశీలనలో జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతీ ఒక్కరు బాధ్యతగా

# మొక్కలు నాటాలి

**ప్రకృతిని మనం కాపాడితేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది**

**స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పర్యావరణాన్ని రక్షించాలన్న, వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కల పెంపకం ఒకటే మార్గం అని కావున ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కుడా తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామ పరిధిలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కుబడిగా మొక్కలు నాటకుండా నాటిన మొక్కలను పరిరక్షించి వాటిని వృక్షాలుగా చేసే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. గత 10ఏళ్లుగా ఈ కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలలో 50శాతం మొక్కలు కూడా కాపాడలేక పోయమని అన్నారు. ఈ రోజు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలన్నింటిని కాపాడాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు. అలాగే వన మహోత్సవం సందర్బంగా నాటిన మొక్కలను కాపాడే విధంగా అటవీ శాఖ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని వెల్లడించారు. అడవులు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో మార్పులు ఏర్పడి ప్రకృతి వైరీత్యాలు ఏర్పడుతాయాన్ని పేర్కొన్నారు. అలాగే వన్య ప్రాణులు పంట పొలాలు నాశనం చేయడం, జనావాసాలోకి రావడం జరుగుతున్నాయని తెలిపారు. వన్య ప్రాణులు జనావాసాలలోకి రాకుండా బ్లాక్ ఫారెస్ట్ జోన్లు ఏర్పాటు చేసి పండ్ల మొక్కలు నాటలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ పాఠశాలకు ఇప్పటికే కోటి 45లక్షలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. వారం రోజులలో ఆర్.వో వాటర్ ప్లాంట్, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారంలో ఒకేసారి వాటర్ ప్రారంభోత్సవం, అభివృద్ధి కోటి 45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిని స్వంత బిడ్డలుగా చూసుకోవాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోమల, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, ఆర్డీవో, డిఆర్డీవో, జిల్లా అటవీ శాఖ అధికారి, తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈవో, కస్తూరిభా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యమైన సేవలందించాలి

- **రైతు సంక్షేమానికి ఐకేపీ రైతు సేవా కేంద్రాలు కీలకం**
- **ఐకేపీ రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్**

**జనగామ, మన చౌరాస్తా :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉండేలా ఐకేపీ రైతు సేవా కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. గురువారం జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకేపీ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించి, కేంద్రంలోని సౌకర్యాలు, నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐకేపీ రైతు సేవా కేంద్రంలో విక్రయించే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు సంబంధించిన లైసెన్సులను దుకాణంలో స్పష్టంగా కనిపించే విధంగా భద్రంగా ప్రదర్శించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసే వ్యవసాయ ఇన్‌పుట్‌లపై పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టాలు కలగకుండా నాణ్యమైన విత్తనాలు, ప్రమాణాలకు అనుగుణమైన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. నకిలీ (లేదా) నాసిరకం ఉత్పత్తులకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలన్నారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈపాస్ (EPOS) యంత్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రైతులకు విక్రయాల నమోదు, బిల్లుల జారీ, స్టాక్ నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి, సంబంధిత నిర్వాహకులకు సూచనలు చేశారు. రైతు సేవా కేంద్రాన్ని క్రమబద్ధంగా, సమర్థవంతంగా నడిపిస్తే ప్రతి నెల రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు విశ్వసనీయ సేవా కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏపీడీ నూరుద్దీన్, సంబంధిత అధికారులు, రైతు సేవా కేంద్రాల మహిళలు పాల్గొన్నారు.





## అంగన్వాడీ కేంద్రం పరిశీలన

జనగామ, మన చౌరాస్తా : చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, పోషకాహార స్థితిగతులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. గురువారం జనగామ మండలంలోని మరిగడిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, కేంద్రం నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నమోదైన చిన్నారుల ఎత్తు, బరువులను స్వయంగా పర్యవేక్షించి, కొలతల నమోదుపై ఆరా తీశారు. పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన వివరాలను అంగన్వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



## అభివృద్ధి పనుల తనిఖీ

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెయిన్ రోడ్ నుండి గార్లకుంట, సూర్యాపేట రోడ్ వరకు వరద నీటికాలువ రూ 910.00 లక్షలు తో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి పురోగతి ని తెలుసుకున్నారు. ఈ పనిలో భాగంగా ప్రస్తుతం సెంట్ మేరీ స్కూల్ వద్ద చేపడుతున్న పనులను తనిఖీ చేసి సంబదిత అధికారులతో మాట్లాడిన కలెక్టర్ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ప్రస్తుతం సెంట్ మేరీ స్కూల్ వద్ద చేపట్టిన వరద నీటికాలువను 35 నుండి 40 రోజులలో పూర్తి చేయవలెనని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటడమే కాదు.. పరిరక్షణ కూడా ముఖ్యం

- **ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం**
- **మొక్కలు నాటిన కలెక్టర్, అధికారులు**
- **వారం లోగా జిల్లా టార్గెట్ పూర్తి కావాలి**
- **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** అటవీ పెంపకాన్ని ప్రోత్సహించడానికి అలాగే పర్యావరణ పరిరక్షణ కై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యత గా మొక్కలను నాటలని పిలుపు నిచ్చారు. భావి తరాలకు సహజ సిద్ధమైన వాయువును అందించేందుకు, అటవీ విస్తీర్ణాన్ని పెంచడం మరియు గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించెందుకు ప్రారంభం అయిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో వివిధ శాఖల అధికారులు తమ లక్ష్యాలను వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్కను సంరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘లోకో పైలెట్ సాబ్’ పాట ఆవిష్కరణ

**కాజీపేట, మన చౌరాస్తా :** ఇండియన్ రైల్వేలో లోకో పైలట్ల సేవలు వెలకట్టలేనివి అని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్రటరీ కామ్రేడ్ పిల్లలమర్రి రవీందర్ పేర్కొన్నారు. గురువారం కాజీపేటలో నిర్వహించిన పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా పాట రచయిత , గాయకుడు పల్లె నరేందర్ ను అభినందించారు. లోకో పైలట్ల సమస్యలపై యూనియన్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో కాజీపేట వివిధ బ్రాంచిల నాయకులు పి.సాయి కుమార్, వేద ప్రకాష్, సదానందం, రాజేందర్, యుగంధర్, సమ్మయ్య, సంగ రమేష్, జానీ మియా, భిక్షపతి, రాజు, ఇబ్రహీం, ముకుందం, కుమారస్వామి, నల్ల రమేష్, రఘు, ప్రవీణ్ , మహేశ్ తదితరులు పాల్గొన్నారు.








Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**